చిరునవ్వుతో పలకరిస్తూ..

పులిచెర్ల(కల్లూరు): రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం మండలంలో నిర్వహించిన తొలిరోజు పర్యటనలో ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో ఆత్మీయంగా పలకరిస్తూ.. వారితో మమేకమవుతూ మీకు అండగా తానున్నాంటూ ముందుకు సాగారు. మండలంలోని శ్రీనివాసపురంలో పల్లెబాట కార్యక్రమం ప్రారంభమైంది. అక్కడి నుంచి అడుగడుగునా మంత్రికి మహిళలు హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మండలంలోని 8 పంచాయతీల్లోని 47 గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పర్యటనకు విచ్చేసిన ప్రజలను సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.


బోడిరెడ్డిగారిపల్లెలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

మండల పర్యటనలో తొలిరోజు మతుకువారిపల్లె, చల్లావారిపల్లె, బోడిరెడ్డిగారిపల్లె, చెరుకువారిపల్లె, పెద్దహరిజనవాడల్లో ఆర్వో ప్లాంట్‌లను ప్రారంభించారు. అలాగే వెంకటదాసరపల్లెలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, దిగువపాకలవారిపల్లెలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు.

మంత్రిపెద్దిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక

పల్లెబాట కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వెంకట దాసరపల్లె పంచాయతీ పొట్టి సిద్దారెడ్డిగారిపల్లెకు చెందిన పలువురు నాయకులు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్, మంత్రి పీఏ మునితుకారాం, పార్టీ పరిశీలకులు జింకా చలపతి, పెద్దిరెడ్డి, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి, విరూపాక్షి జమచంద్రారెడ్డి, ఎస్‌ఎస్ రెడ్డి ప్రకాష్, రెడ్డీశ్వరరెడ్డి, వల్లివేడు రాజారెడ్డి, ఎంపీటీపీ పోకల చంద్ర, నాథమునిరెడ్డి, దామోదర్, ఉషారాణి, సర్పంచ్‌లు లక్ష్మీ దామోదర్, ప్రతాప్‌రెడ్డి, నటరాజ, పోకల ఉమాదేవి, నాగమ్మ, కృష్ణయ్య, నాయకులు చంద్రశేఖర రెడ్డి, గోవిందరెడ్డి, ముర్వత్ భాషా, రాయల్ మోహన్, శ్రీనివాసులు, గంగయ్య, సదాశివరెడ్డి, శివ పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో ప్రజలు సుభిక్షం

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన పల్లెబాటలో భాగంగా పులిచెర్ల మండలంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వెంకటదాసరిపల్లెలో స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి దేశంలోనే నిజమైన గ్రామ స్వరాజ్యం తెచ్చారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎవరూ సంక్షేమ పథకాలను ఇంత పారదర్శకంగా అందించలేదన్నారు. సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి 2024 ఎన్నికల్లో అండగా నిలిచి మరోసారి భారీ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.


మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ శ్రేణులు


పాతపేటలో మంత్రి పెద్దిరెడ్డికి హారతులిస్తున్న మహిళలు

ప్రతి గడపకూ అభివృద్ధి ఫలాలు


సమస్యలు వింటున్న ఎమ్మెల్సీ భరత్

- ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతి గడపకు అభివృద్ధి ఫలాలు అందించడమే గడప గడపకు మన ప్రభుత్వం లక్ష్యమని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. బుధవారం మండలంలోని గరిగచీనేపల్లె, ఎస్సీ కాలనీ, దిగువ కాకిమడుగు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్లలో జగన్‌మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేసి, సమస్యలు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తుల నుంచి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారించారు. జిల్లాస్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడి నియోజకవర్గమైనా ఎక్కడా ముఖ్యమంత్రి జగనన్న వివక్ష చూపలేదని, కుప్పం నియోజకవర్గానికి ఏ పనులను కావాలన్నా అడిగిన వెంటనే మంజూరు చేస్తున్నారని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రి నియోజకవర్గమైనా ప్రధాన సమస్యలను ఎవరు పట్టించుకోలేదని, ప్రస్తుతం మంత్రి రామచంద్రారెడ్డి సహకారంతో నిజమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. శాశ్వత తాగునీరు, సాగునీరు అందించడంతో గత ప్రభుత్వం విఫలమైందని, శాశ్వత పరిష్కారం కోసం హంద్రీనీవా పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలో పాలారు ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వన్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వనిత, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ సభ్యుడు శరవణ, మురుగేష్, కుట్టి, రవి, ఈశ్వర్, సోమశేఖర్, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

సదుం: మండలంలోని బల్లావాండ్లపల్లెకు సర్పంచ్ రెడ్డిదీప ఆధ్వర్యంలో బుధవారం తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేసి, తాగునీటి సమస్యను పరిష్కరించారు. ఇటీవల మండలంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో గ్రామానికి నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆయనకు విన్నవించారు. ఈ నేపథ్యంలో పైప్‌లైన్ ఏర్పాటు చేసి, సమస్య పరిష్కరించారు.

ఘనంగా బాబా విగ్రహప్రతిష్ట

గంగవరం: మండల కేంద్రంలో ఉన్న షిరిడీ సాయి బాబా మందిరంలో బుధవారం బాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి బాబాకు అభిషేకాలు, పూజలు, హోమాలు, పూర్ణాహుతి, అర్చనలు, ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, బాబాని దర్శించుకుని, తీర్థప్రసాదాలు అందుకున్నారు. సాయంత్రం 108 కలశాలతో బాబాకి జలాభిషేకం నిర్వహించారు.



క్లుప్తంగా

ఉపాధి పనులు వేగవంతం చేయండి

చౌడేపల్లె: గ్రామాల్లో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఏపీఓ శ్రీనివాసులుయాదవ్ సూచించారు. బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో కనీసం 50 మందికి తక్కువ లేకుండా కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలన్నారు. పంచాయతీ వారీగా కేటాయించిన లక్ష్యాలను అధిగమించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. టీఏలు ధనుంజయుడు, అమరనాథ్, సయ్యద్‌బాషా, సీఓలు హరిప్రసాద్, భరత్ పాల్గొన్నారు.

293 పశువులకు పరీక్షలు

చౌడేపల్లె: మండలంలోని జంగాలపల్లెలో బుధవారం నిర్వహించిన ఉచిత పశువైద్యశిబిరంలో 293 పశువులకు వైద్యపరీక్షలు చేశారు. పిడుదుల నివారణకు బూటాక్స్ పిచికారి చేశారు. పశువైద్యాధికారి పవన్‌కుమార్ మాట్లాడుతూ శీతాకాలంలో పశువులను మంచులో కట్టి ఉంచితే శ్వాసకోశవ్యాధి (న్యూమోనియా) వస్తుందన్నారు. పశువుల పాకలో గోనె సంచులను పరదాల మాదిరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది రెడ్డిప్రసాద్, విజయ్, మురళి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

సోమల: విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎంపీడీఓ నాగరాజ ఆదేశించారు. బుధవారం మండలంలోని నంజంపేట ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుతో పాటు ఉపాధ్యాయుల హాజరు, రికార్డులను పరిశీలించారు. అనంతరం నంజంపేట జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మహమ్మదాలి జిన్నా, మాజీ సర్పంచ్ ఖయ్యూం పాల్గొన్నారు.

త్వరితగతిన పూర్తి చేయాలి

పెద్దపంజాణి: ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ విశ్వనాథ్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం మండలంలోని చలమంగళం పంచాయతీలో ఆయన హౌసింగ్ అధికారులతో కలసి పర్యటించారు. పంచాయతీలో జరుగుతున్న పనులను పరిశీలించారు.

రచ్చబండకు భూమిపూజ

సోమల: మండలంలోని బోయకొండ గంగమ్మ ఆలయం సమీపంలో రచ్చబండ నిర్మాణానికి బుధవారం ఎంపీపీ ఈశ్వరయ్య భూమిపూజ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి పీఏ మురళీకృష్ణారెడ్డి, సర్పంచ్ సిద్దులమ్మ, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ప్రభాకర్, వాటర్‌షెడ్ చైర్మన్ పుష్పావతి, ఎంపీటీసీ సభ్యురాలు సర స్వతమ్మ, సాంబయ్య, తులసీరాం పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

సోమల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పంపిన క్యాలెండర్లను ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్‌లకు అందజేశారు. మంత్రి పెద్దిరెడ్డి పీఏ మురళీకృష్ణారెడ్డి, ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ ప్రభాకర, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, రాశెట్టి మధు, ఐలా సూరి పాల్గొన్నారు.

ఎంవీఐకి సన్మానం

పుంగనూరు: స్థానిక ఎంవీఐ రవీంద్రనాయక్‌కు బుధవారం సన్మానం చేశారు. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ బాణావత్ మునీంద్రనాయక్, ఎన్‌జీఓల సంఘం కార్యదర్శి నాగేనాయక్, పీడీఎఫ్ అధ్యక్షుడు బానుప్రసాద్ కలసి నూతనంగా వచ్చిన ఎంవీఐ రవీంద్ర నాయక్‌ను సన్మానించారు. బంజార సంఘం నాయకులు బాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు సన్మానం

కుప్పం: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని సీనియర్ సిటిజన్లను ఆయా వార్డు కౌన్సిలర్లు సన్మానించారు. బుధవారం కౌన్సిలర్ హఫీజ్ మెడల్ కాలనీలో సచివాలయం పరిధిలోని పలువురి సన్మానించారు.

మంచి మార్కులతోనే భవిత

కుప్పం: డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికీ ఉన్నత ఉద్యోగఅవకాశాలు ఉన్నాయని ఐఆర్‌ఎం విద్యా సంస్థల చైర్మన్ దయానిధి తెలిపారు. బుధవారం ఐఆర్‌ఎం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కేరీర్ బ్రేక్ త్రూ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. బెంగళూరుకు చెంది ప్రముఖ పరిశ్రమ సీఈఓలు అజయ్‌కుమార్ రెడ్డి, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మంచి మార్కులు సాధిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు.

వీఆర్‌కు రామకుప్పం ఎస్‌ఐ

రామకుప్పం: ఎస్‌ఐ ఉమామహేశ్వర్‌రెడ్డిని వీఆర్‌కు బదిలీ చేస్తూ బుధవారం జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న బి.కృష్ణయ్యను ఇక్కడికి బదిలీ చేశారు.

ఎన్‌వీజీ క్యాలెండర్ల పంపిణీ


పెద్దపంజాణి: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నేతలు

గంగవరం/పెద్దపంజాణి/వి.కోట: పలమనేరు ఎమ్మెల్యే, ఎన్‌వీజీ ఫౌండేషన్ అధినేత వెంకటేగౌడ ఆధ్వర్యంలో ఇటీవల ఆవిష్కరించిన 2023 న్యూఇయర్ క్యాలెండర్లను వైఎస్సార్ సీపీ నేతలు బుధవారం పార్టీ నాయకులకు అందజేశారు. అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంటికీ ఈ క్యాలెండర్లను పంపిణీ చేయాలని చెప్పారు.

రూ.44.74 కోట్లతో రెండు సాగునీటి ప్రాజెక్టులు

రొంపిచెర్ల: మండలంలో రూ.44.74 కోట్లతో రెండు సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని, ప్రసంగించారు. పెద్దగొట్టిగల్లు- బండకిందపల్లె గ్రామాల సరిహద్దులో రూ. 24.57 కోట్లతో బడబళ్లవంక ప్రాజెక్టు, గానుగచింత పంచాయతీలో కప్పలేరు నుంచి అచ్చార్ల చెరువు మీదుగా చిచ్చిలివారిపల్లె వరకు సప్లయ్ చానల్ ద్వారా చెరువులకు నీరు మళ్లించేందుకు రూ. 20.17 కోటతో మరో ప్రాజెక్టు నిర్మాణానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మోడల్ స్కూల్ భవన నిర్మాణ పనులకు ప్రభుత్వం నుంచి రూ.3 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయశేఖర్, సీరాజున్నీసా, రమణమ్మ, సర్పంచ్‌లు ఇబ్రహీంఖాన్, రమణయ్య, సుధారాణి, హేమలత, డీటీ వెంకటరమణారెడ్డి, ఏఓ సుధారాణి, పశు వైద్యాధికారి శ్రీధర్, ఉద్యన వనశాఖ అధికారి సంతోషి కుమారి, సీడీపీఓ రాజమ్మ, ఎంఈఓ హసన్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి

ఆర్థిక సహాయం

సోమల: కందూరు పంచాయతీకి చెందిన వలంటీర్ రజినికి ప్రజాప్రతినిధులు ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీపీ ఈశ్వరయ్య, సర్పంచ్ బాషా మసూద్ పాల్గొన్నారు.

డిమాండ్ ఉన్న మొక్కలే పెంచాలి

కుప్పంరూరల్: స్థానిక రైతుల డిమాండ్‌కు అనుగుణంగా మొక్కలు పెంచి, పంపిణీ చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ మేఘస్వరూప్, జిల్లా ఉద్యానాధికారి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శాంతిపురం, కుప్పం మండలాల్లోని వ్యవసాయ క్షేత్రాలను వారు సందర్శించారు. కుప్పం మండలంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీని సందర్శించి, అక్కడ అంటు కట్టే మొక్కలను పరిశీలించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక రైతుల డిమాండ్, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మొక్కలను పెంచడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే మార్కెట్‌లో ధరలు అధికంగా ఉండే కూరగాయలు, పూలను రైతులు సాగు చేసేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. గ్రీన్‌హౌస్, పాలి హౌస్ గురించి రైతులకు వివరించి, వాటి లాభాలను వివరించాలన్నారు. కమతమూరు ఉద్యాన రైతుల సంఘాన్ని సందర్శించి, మండలంలో మరిన్ని రైతు సంఘాలను ఏర్పాటు చేసి, పూల ఎగుమతి పెంచాలని చెప్పారు. అక్కడి రైతులతో మాట్లాడి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూలుకుంట, కొత్తఇండ్లు గ్రామంలో సాగవుతున్న గ్రీన్ హౌస్ వ్యవసాయం, డ్రాగన్ ఫ్రూట్ క్షేత్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ ఏడీ కోటేశ్వరరావు, ఉద్యానవన శాఖాధికారి డింపు ప్రియ పాల్గొన్నారు.


మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

విద్యుత్ సమస్యలు పరిష్కారం

పుంగనూరు: మంత్రి పెద్దిరెడ్డి సొంత నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తున్నారని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ట్రాన్స్‌కో ఎస్‌ఈ కృష్ణారెడ్డి, డీఈ విజయన్ ఆధ్వర్యంలో ఎంసీ పల్లెలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే కుమ్మరనత్తం పంచాయతీ పిచ్చిగుండ్లపల్లె వద్ద ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దులోని పుంగనూరు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మంత్రి 16 సబ్‌స్టేషన్లు మంజూరు చేశారని తెలిపారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుకు చిత్తూరు, మదనపల్లెకు వెళ్లేవారని, ప్రస్తుతం ఇక్కడ ఏర్పాటు చేయడంతో రైతుల ట్రాన్స్‌ఫార్మర్లు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పుంగనూరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రతి ఒక్కరు వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి రుణపడి ఉండాలని సూచించారు. మంత్రి పెద్దిరెడ్డి ఏపీ చంద్రహాస్, యాదవ సంఘం జిల్లా కార్యదర్శి సుబ్రమణ్య యాదవ్, ట్రాన్స్‌కో ఏడీ రవికుమార్, ఏఈ ధనుంజయమూర్తి, కాంట్రాక్టర్ రవిశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఈ కృష్ణారెడ్డి

పథకాలపై కేత్రస్థాయి పరిశీలన

వి.కోట: ఉద్యానశాఖ ద్వారా అమలు చేస్తున్న పలు పథకాలను బుధవారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మేఘ స్వరూప్ పరిశీలించారు. మండలంలోని జవునపల్లెలోని మామిడి పంట, ఫారమ్‌పాండ్‌లు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్‌ను పరిశీలించారు. అలాగే సుద్దుల కుప్పం గ్రా మానికి చెందిన రైతు చలపతి, లైట్స్‌తో సాగు చేసిన చేమంతిపంటను పరిశీలించారు.


డ్రిప్‌ను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

పోస్టాఫీసుల్లో పొదుపు ఖాతాలు తెరవాలి

పుంగనూరు: తల్లిదండ్రులు తమ పిల్లల పొదుపు ఖాతాలను పోస్టాఫీసుల్లో తెరచి, పొదుపు చేయడం పిల్లలకు నేర్పించాలని జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ చెన్నకేశవులు సూచించారు. ఇన్‌స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఉద్యోగులు, ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ పదేళ్ల లోపు ఆడపిల్లల పేరున ఖాతాలు రూ.250తో తల్లిదండ్రులు ప్రారంభించుకోవచ్చన్నారు. అలాగే బాలికలకు వివాహానంతరం ఖాతాను కొనసాగిస్తూ పొదుపు చేసిన సొమ్ము 50 శాతం డ్రా చేసుకునేందుకు వీలుందన్నారు. సుకన్య సంమృద్ధి యోజన ఖాతాలో పొదుపు చేసే సొమ్ముకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉందన్నారు. అలాగే 15 సంవత్సరాల పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను రూ.500 నుంచి ప్రారంభించి సొమ్మును జమ చేసుకునే సౌకర్యం కల్పించామన్నారు. పోస్టాఫీసుల్లో సేవింగ్ అకౌంట్లు, ఉమ్మడి ఖాతాలు తెరుచుకునే సౌకర్యం కల్పించామన్నారు. ఖాతాదారులకు ఏటీఎం కార్డులు, అత్యధిక వడ్డీ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ నీలిమ, ఇన్‌స్పెక్టర్ మదన్‌మోహన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పోస్టల్ ఎస్పీ చెన్నకేశవులు

వైభవంగా బాటగంగమ్మ జాతర

బైరెడ్డిపల్లె: మండలంలోని మూగనపల్లెలో మంగళవారం రాత్రి బాటగంగమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. అమ్మవారి శిరస్సును ఊరేగించారు. బుధవారం ఉదయం ఆలయం వద్ద ప్రతిష్ఠించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సర్పంచ్‌లు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, బాలకృష్ణగౌడు, చంద్రమౌళి, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.


అమ్మవారి సేవలో వైఎస్సార్ సీపీ నేతలు

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

పలమనేరు: రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఓటర్ల దినోత్సవంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కుప్పుస్వామి, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, మండల ఉపఎన్నికల అధికారి గీతాంజలి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

చౌడేపల్లె: ఓటుహక్కు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్ మాధవ రాజు అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఆర్ఐ సుధాకర్‌నాయక్, లెక్చరర్ బాలాజీ పాల్గొన్నారు.

అందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి

కుప్పంరూరల్: దేశ పౌరులందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. అధ్యాపకులు నాగరాజు, నారాయణమూర్తి, శైలజ, శ్రీనివాసులు పాల్గొన్నారు.


సోమలలో ప్రతిజ్ఞ చేస్తున్న డీటీ ప్రకాష్‌బాబు

ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

సోమల: అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని డీటీ ప్రకాష్ బాబు తెలిపారు. ర్యాలీ నిర్వహించి, మానవ హారం ఏర్పాటు చేసి, ప్రతిజ్ఞ చేశారు. మంత్రి పీఏ మురళీకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ప్రభాకర్, నాగభూషణం రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఓటర్ల దినోత్సవం

పెద్దపంజాణి: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. తహసీల్దార్ హనుమంతు, ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్, ఎంఈఓ హేమలత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, తమ్మిరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: రెవెన్యూ కార్యాలయం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీ చేసి, మానవహారం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ గుర్రప్ప, ఎంపీడీఓ శంకర్ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని లక్కనపల్లెలో సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లకు సత్కారం చేశారు.

గంగవరంలో..

గంగవరం: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మండలంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ మురళి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు.


పలమనేరు: మాట్లాడుతున్న ప్రిన్సిపల్


చౌడేపల్లె : ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్


సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు